దేశాన్ని నడిపించేది రాజ్యాంగం

పెద్దపల్లి కమాన్ : ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్జి హేమంత్ కుమార్

కోల్‌సిటీ : అంబేద్కర్ విగ్రహానికి నమస్కరిస్తున్న మాజీ మంత్రి కొప్పుల

మంథని రూరల్: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి కమాన్, నవంబర్ 26 : దేశానికి స్వాతంత్ర్య వచ్చాక ప్రజలకు న్యాయమైన పరిపాలన అందించేందుకు, వ్యవస్థలను సక్రమంగా నడిపించేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో 189 మంది మేధావులు రచించిన పుస్తకమే భారత రాజ్యాంగమని పెద్దపల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డీ హేమంత్‌కుమార్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. జడ్జిలు విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కోర్టులో న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. సీనియర్ సివిల్ జడ్జి బీ శ్రీనివాసులు, జూనియర్ సివిల్ జడ్జి ఎన్ మంజుల, బార్ అసోసియేషన్ కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్, ప్రభుత్వ న్యాయవాది డీవీఎస్ మూర్తి, లోక్ అదాలత్ సభ్యులు ఎన్ శ్రీనివాస్, కే సంకీర్తన, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచానికే ఆదర్శం భారత రాజ్యాంగం

కోల్‌సిటీ, నవంబర్ 26: భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖనిలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం నిర్వహించారు. కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్, పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అధ్యక్షతనజరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, కార్పొరేటర్లు జనగామ కవిత, గాదం విజయ, బాదె అంజలీ దేవి, కుమ్మరి శ్రీనివాస్, జంజర్ల మౌనిక, సీపీఎం కార్యదర్శి యాకయ్య పాల్గొన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, కార్పొరేటర్లు పెద్దెల్లి తేజస్విని, రాజ్‌కుమార్, నాయకులు సలీం, పెద్దెల్లి ప్రకాష్, అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, డీఈ షాబాజ్, సూపరింటెండెంట్ ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ఐ కరుణాకర్, హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 26: రాజ్యాంగ పరిరక్షణ దేశ ప్రజలుగా మన అందరిపై ఉందని గోదావరిఖని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ వెంకట సచిన్‌రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళవారం గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి కేక్‌కట్ చేశారు. బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పులిపాక ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, నాయకులు గోశిక ప్రకాశ్, మహేందర్, వరలక్ష్మి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు గొర్రె రమేశ్, చందాల శైలజ, సంజయ్‌కుమార్, శ్రీనివాసరావు, ఉమర్‌కుమార్ ఉన్నారు. గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రమాకాంత్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దళిత హక్కుల పోరాట సమితి నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిషన్ ఓజా, వైఎస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్జీ-1లో ..

గోదావరిఖని, నవంబర్ 26: ఆర్జీ-1 ఏరియాలో ఎన్విరాన్‌మెంట్ డీజీఎం ఆంజనేయప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ ఏజీఎం ఐఈడీ ఆంజనేయులు, ఏఐటీయూసీ జీఎం ఆఫీస్ ఇన్‌చార్జి రాజు, సీఎంవోఏఐ ప్రతినిధి క్రాంతి, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మీబాయి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, అధికారులు కుమారస్వామి, ప్రభాకర్, బీమ్లా, రాజేశ్, కర్ణ, వీరారెడ్డి ఉన్నారు.

జ్యోతినగర్, నవంబర్ 26: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని అంబేద్కర్ వికాస్ భవన్‌లో ఎన్టీపీసీ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్సీ జీఎం అలోక్ కుమార్ త్రిపాఠి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఉదయం టౌన్‌షిప్ లో జీఎంలు, ఉద్యోగులు బ్యానర్లతో మార్నింగ్ వాక్ చేపట్టారు. రాత్రి టౌన్‌షిప్‌లోని కాకతీయ ఫంక్షన్‌లో సాంస్కృతిక వేడుకలతో రాజ్యాంగ దినోత్సవం ముగిసింది. ఇక్కడ తెలంగాణ ప్రాజెక్టు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్సీ జీఎం ఏఆర్ దాస్, ఉన్నతాధికారులు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు ఉన్నారు. రామగుండం అంబేద్కర్ చౌక్‌లో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కార్పొరేషన్ అధ్యక్షుడు కుక్క గంగాప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు బుషి పాక సంతోష్ మహారాజ్, పుష్పాక గంగారం, జరుపుల శ్రీను, ఇస్లావత్ సారయ్య నాయక్, చెట్టి రాజశేఖర్, జూల రవి, కల్వల రాయమల్లు, అర్ముళ్ల శ్యామ్, గుర్రం సాయి ఉన్నారు.

జూలపల్లి, నవంబర్ 26 : పెద్దాపూర్ 'ఆదర్శ' పాఠశాలలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగంపై వ్యాస రచన, ప్రసంగ పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలకు సంస్థ తరపున బహుమతులు అందజేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ షాదుల్, సంస్థ నిర్వాహకులు సందవేని ఓమేశ్, ఉపాధ్యాయులు కుమారస్వామి, ప్రవీణ్, నవీన్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్,నవంబర్ 26: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమాలను ప్రారంభించారు. సుద్దాలలో పశువుల పాక నిర్మాణ పనులు చేపట్టారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, ఎంపీవో సమ్మిరెడ్డి, ఏపీవో మల్లీశ్వరి, కార్యదర్శి సాగర్, టీపీ కుమార్, గ్రామస్తులు ఉన్నారు.

ఓదెల, నవంబర్ 26: అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కొలనూర్‌లో, ఓదెల తహసీల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో తిరుపతి, డీటీ బాలసాని శ్రీనివాస్‌గౌడ్, అంబేద్కర్ సంఘ నాయకులు మాటూరి రత్నం, దొడ్డె శంకర్, పల్లె కనకయ్య, సాత్తూరి అనిల్, రెవెన్యూ సిబ్బంది వెంకటేశ్, రామ్మూర్తి, మౌనిక, రజిత, రాజేశ్వరి పాల్గొన్నారు.

పెద్దపల్లి, నవంబర్26: మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేశ్ సిబ్బందితో రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మేనేజర్ కట్ట శివప్రసాద్, ఏఈ సతీశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, నవంబర్26:మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మార్సీలో జరిగిన వేడుకల్లో ఎంఈవో మహేశ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయ సిబ్బంది, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మంథని/మంథని రూరల్, నవంబర్ 26: భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవాన్ని మంథని ఆర్డీవో కార్యాలయం, డిగ్రీ కళాశాలతో పాటుగా పలు ప్రభుత్వ కార్యాలయల్లో నిర్వహించారు. మంథని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సురేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, నాయకులు తగరం శంకర్ లాల్, ఎక్కేటి అనంతరెడ్డి, ఆరెపెల్లి కుమార్, వేముల లక్ష్మయ్య, డీటీ గిరి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పర్శయ్య ఉన్నారు.

రామగిరి, నవంబర్ 26: హక్కులతోపాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీఎం కార్యాలయం ఆవరణలో మంగళవారం ఉద్యోగులతో రాజ్యాంగ ప్రవేశికను చదివారు. కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, నవంబర్ 24 : మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, నాయకులు బోనాల వెంకటేశ్, నీలం శ్రీనివాస్, ఆకుల గట్టయ్య, బొమ్మగాని అనిల్ గౌడ్, భాస్కర్, పాలుదాసరి సాయి, గుర్రం లక్ష్మిమల్లు, బొల్లెపల్లి శంకర్‌గౌడ్, ఎలబోయిన మూర్తి, తోట రాజకుమార్, శంకర్ పాల్గొన్నారు.

నాన్ బెయిల్ వారెంట్ జారీ అయితే జైలుకే

పెద్దపల్లి టౌన్, నవంబర్26: నాన్ బెయిల్ జారీ అయితే ఇక నుంచి జైలుకే పంపుతామని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ ఆదేశాల మేరకు పెద్దపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వారెంట్ ఎగ్జిక్యూటివ్ టీం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వివిధ కేసుల్లో వారెంట్ అయిన నిందితులను మంగళవారం అరెస్టు చేసినట్లు తెలిపారు. మూలసాలకు చెందిన కొయ్యడ చిరంజీవి, ఎల్లయ్య, గోదావరిఖనికి చెందిన గజెల్లి అంజయ్య, కనుమల్ల స్వరూప, గజెల్లి సతీశ్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని పేర్కొన్నారు.

కఠినంగా వ్యవహరించాలి

పెద్దపల్లి టౌన్, నవంబర్26: పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలని పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల ట్రాఫిక్ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మొత్తం 13 మందిని మంగళవారం కోర్టులో హాజరుపర్చినట్లు ట్రాఫిక్ సీఐ బీ అనిల్‌కుమార్ తెలిపారు. న్యాయమూర్తి 13 మందికి రూ. 14,500 జరిమానా విధించారు. సుద్దాలకు చెందిన మామిడి రమేశ్, పెద్దపల్లికి చెందిన పంకజ్‌లకు రూ. 500 జరిమానాతోపాటు సామాజిక సేవలో భాగంగా మూడు రోజుల పాటు పారిశుధ్య పనులు చేయాలని జడ్జి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

పరామర్శ

సుల్తానాబాద్ రూరల్, నవంబర్ 26: మండలంలోని మియ్యాపూర్‌కు చెందిన దొడ్ల దేవేందర్ తండ్రి ఇటీవల మృతి చెందాడు. టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరుమల్ల రాకేశ్ కుమార్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Smt Pallerla Sandhya, W/o. Santhosh Kumar, Age: 31, Occ: Business,Village:Nittur, Mdl&Dist. Peddapalli ,All that part and parcel of open place in Sy.No. 109/C/2, out of which an extent of 242.00 Sq.yards eq to 202.34 Sq.Meters, is Bounded by, లో కల ఈ హద్దులు.

North: 66-0 wide R&B Road
South: 12-0 wide Road
East: Open place of Katherla Rajamma
West: Open place of Pallerla Srinivas

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్షయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (3) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పెన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ Nandelli Laxmi Rani W/o. Ramchander rao,(old Name) H.No. 2-8-49/1, Autonagar Sircilla Town & Mandal,Rajanna Sircilla Dist. My Name Was changed to Nandelli Laxmi W/o. RamchanderRao (New Name)
NTK-335466

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే

పెద్దపల్లి రూరల్, నవంబర్ 26: సబ్బితంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే విజయరమణారావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తన స్నేహహితురాలు సంధ్య కోరిక మేరకు శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయానికి అటాచ్ చేశామని వెల్లడించారు. అక్కడి నుంచి ఈ దేవాలయానికి ప్రతి నెల రూ.20 వేలు వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ పర్యవేక్షణలో సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐలు లక్ష్మన్‌రావు, స్వామి, సులువ వెంకటేశ్, లక్ష్మణ్ భారీ బందోబస్తు చేపట్టారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

ఎలిగేడు,నవంబర్ 26: సంక్షేమం, అభివృద్ధే ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణరావు అన్నారు. ప్రజా పాలన–ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సుల్తాన్‌పూర్ నుంచి శివపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, సుల్తాన్‌పూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, పీఆర్ఏఈ జగదీష్, ఏపీఎం సుధాకర్, ఏపీవో సదానందం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెక్కులు అందజేస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్

ధర్మారం,నవంబర్ 26: విప్ అడ్లూరి లక్ష్మణ్ మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఎంపీడీవో కార్యాలయంలో 91 మందికి రూ.25.73 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కొత్తపల్లిలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బొమ్మారెడ్డిపల్లిలో గొర్రెల షెడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ ఎండీ ఆరిఫొద్దీన్, ఎంపీవో కే రమేశ్, ఆర్ఐ -2 వరలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్, వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, డైరెక్టర్ కాంపల్లి రాజేశం, పాల్గొన్నారు.

రూ.6.75 లక్షల చెక్కు అందజేత

ధర్మారంలో బొడిగె మల్లేశం గ్యాస్ సిలిండర్ పేలి మరణించగా, బాధిత కుటుంబానికి మంజూరైన రూ.6.75 లక్షల చెక్కును స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధిత కుటుంబానికి విప్ లక్ష్మణ్ కుమార్ అందజేశారు. రెండేళ్ల క్రితం ప్రమాదవశాత్తు ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో మల్లేశం చనిపోయాడు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ద్వారా బీమా పరిహారం మంజూరు కాగా, మల్లేశం భార్య మానసకు చెక్కు అందజేశారు.

టీబీని ప్రాథమిక దశలోనే గుర్తించాలి

కాల్వశ్రీరాంపూర్/ఓదెల, నవంబర్26: టీబీని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే పూర్తి స్థాయిలో అరికట్టవచ్చని డాక్టర్ సంజనీష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో మంగళవారం టీబీ చాంపియన్‌ల శిక్షణ కార్యక్రమం జరిగింది. కాల్వశ్రీరాంపూర్, ఓదెల, కూనారం కొలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో టీబీ జయించిన ఛాంపియన్‌లకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో డాక్టర్ సంజనీష్ మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, టీబీ నోడల్ నిర్వాహకులు శ్రీనివాస్, వైద్య సిబ్బంది శ్రీనివాస్ వినీత్, సుధాకర్, లక్ష్మణ్, ప్రభాకర్, వాసవాచారి పాల్గొన్నారు.

'ఖని'లో పోలీసుల తనిఖీలు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 26: కొన్ని రోజులుగా గోదావరిఖనిలో పలువురు ఆకతాయిలు మద్యం తాగి పోలీస్ పెట్రోలింగ్ లేని సమయంలో డ్యూటీకి వెళ్తున్న సింగరేణి ఉద్యోగులు, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం అర్ధరాత్రి వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పెట్రోలింగ్, తనిఖీలు చేపట్టారు. తనిఖీలో పలువురు యువకులు, వారి మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని ఠాణాకు తరలించారు.పట్టుబడిన యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇక్కడ వన్‌టౌన్ 2 సీఐ కే రవీందర్, ఎస్ఐలు రమేశ్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

గంజాయి దహనం

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 26: నిందితుల నుంచి సీజ్ చేసిన 521.544 కిలోల గంజాయిని కమిషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా 2021 నుంచి వివిధ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన 64కేసుల్లో నిందితుల నుంచి దాదాపు రూ. 1,30,38,600 విలువ చేసే ఈ గంజాయిని చట్ట ప్రకారం కోర్టు అనుమతితో న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని ఎఫ్ఎస్ఎల్ కోసం శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని మంగళవారం కరీంనగర్ మానకొండూర్‌లోని వెంకటరమణ ఇన్సినేటర్ ఫ్యాక్టరీ వద్ద పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేసినట్లు తెలిపారు. ఇక్కడ డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రామగుండం సీపీ, సభ్యులు అడిషనల్ అడ్మిన్ డీసీపీ రాజు, ఏసీపీలు ఎం రమేశ్, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ జీ సతీశ్ మల్లేశ్, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, ఆర్ఐలు దామోదర్, మల్లేశం పాల్గొన్నారు.

సన్మానం


మేర్గు రమేశ్‌ను సన్మానిస్తున్న రఘువీర్‌సింగ్

జూలపల్లి, నవంబర్ 26 : జూలపల్లిలో పద్మశాలీ సంఘం గ్రామ కమిటీ సభ్యులను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఇక్కడ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేర్గు రమేశ్, ఉపాధ్యక్షులు కోడూరి రాజేశ్వర్, కొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సిరిపురం సత్యం, కోశాధికారి మేర్గు కనకయ్య, సంయుక్త కార్యదర్శి సాంబారి ఆంజనేయులు, కార్యనిర్వాహణ కార్యదర్శి బైరి భూమయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు కొండ విజయ, బీఆర్ఎస్ నాయకులు తొగరు శ్రీనివాస్, మేర శ్రీనివాస్, గంగిపెల్లి శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

ఓదెల, నవంబర్ 26: మహిళలు ఇంటి నుంచి బయటకు వెళ్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని షీం టీం మెంబర్ స్నేహలత సూచించారు. కనగర్తి హైస్కూల్ విద్యార్థులకు షీ టీం పని తీరుపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో మహిళలు, బాలికలు షీ టీం, యాప్‌ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. షీ టీం సభ్యుడు సురేశ్, భరోసా కో-ఆర్డినేటర్ అశ్రీత, ఎంఈవో రమేశ్ పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

ధర్మారం,నవంబర్ 26: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ డిసెంబర్ ఒకటో తేదీన సికింద్రాబాద్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాలల సింహగర్జన సభ పోస్టర్‌ను మండల కేంద్రంలో మంగళవారం విడుదల చేశారు.సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మాల, మాల ఉప కులాల జేఏసీ మండల మండల కన్వీనర్ ఓరెం చిరంజీవి, కమిటీ కో కన్వీనర్లు గంధం మహిపాల్, అయిత వెంకటస్వామి, పానుగంటి కిషన్, తాళ్ల తిరుపతి, దేవి కిషోర్, బొంతల నర్సింగం, గంధం రాజయ్య, మాల సంఘం నాయకులు దేవి రాజలింగయ్య, దేవి జనార్ధన్, కాడే సూర్యనారాయణ, దేవి రమణ, చెనెల్లి సాయికుమార్, దేవి మల్లేశం, సోగాల మురళి, ఆకునూరి మల్లేశం, నిమ్మ నర్సయ్య పాల్గొన్నారు.

రూ. 7వేలకు చేరువలో పత్తి

పెద్దపల్లి, నవంబర్26: క్వింటాలు పత్తికి ప్రభుత్వం మద్దతు ధర రూ. 7512 నిర్ణయించింది. పెద్దపల్లి ఏఎంసీలో ఈ సీజన్‌లో ఎట్టకేలకు రూ. 7వేలకు చేరువైంది. మంగళవారం గరిష్ఠ ధర రూ. 7051 పలికింది. మార్కెట్‌కు 145 మంది రైతులు 539 సంచుల్లో తీసుకొచ్చిన 490 క్వింటాళ్ల పత్తిని ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. క్వింటాల్ పత్తి ధర అత్యధికంగా రూ. 6991, అత్యల్పంగా రూ. 6088, మోడల్ ధర రూ. 6761 లభించిందని మార్కెట్ సెక్రటరీ దేవరాజ్ పృథ్వీరాజ్ తెలిపారు.

సత్కారం

కమాన్‌పూర్, నవంబర్ 26 : సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపికైన పూదరి సత్యనారాయణ గౌడ్‌ను బీఆర్ఎస్ నాయకులు సత్కరించారు. బీఆర్ఎస్‌వై మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలోసత్యనారాయణను సన్మానిం చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీఆర్ఎస్ రామగిరి మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటేశ్, నాయకులు నీలం శ్రీనివాస్, ఆకుల గట్టయ్య, కాపురవేన భాస్కర్ పాల్గొన్నారు.

మంథనిని అభివృద్ధికి కేరాఫ్‌గా మారుస్తాం

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని/మంథని రూరల్,నవంబర్ 26: మంథని నియోజక వర్గాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధికి కేరాఫ్‌గా మారుస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మండలంలోని ఖానాపూర్ నుంచి ఎల్ మడుగు వరకు రూ. 7కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. మంథనిలోని శివ కిరణ్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవంలో, నాగారంలో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణం భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్తులు, షూస్ పంపిణీ చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఆర్డీవో సురేశ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఖిల్లా ప్రాంతంలో అధికారుల సర్వే

మేడిపల్లి శివారులో సర్వే చేస్తున్న అధికారులు

రామగిరి, నవంబర్ 26 : రత్నాపూర్ పంచాయతీ పరిధి మేడిపల్లి శివారులో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు యోచనతో రెండు రోజులుగా రామగిరిఖిల్లా ప్రాంతంలో రెవెన్యూ, సర్వే సిబ్బందితో కలిసి అధికారులు అక్కడి భూములను పరిశీలన చేస్తున్నారు. పట్టా, ప్రభుత్వ, అసైన్డ్ భూములు 218.20 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ కారిడార్‌కు తీసుకోవడానికి ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలిసింది. ఇండస్ట్రియల్ కారిడార్‌కు భూమి కావాలని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, కరీంనగర్ జోన్ ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ కు పంపించారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాలతో మంథని ఆర్డీవో కే సురేశ్, తహసీల్దార్ రామచంద్రరావు ప్రతిపాదనలు తయారు చేశారు. మంగళవారం ఇండస్ట్రీయల్ మేనేజర్, జిల్లా సర్వేయర్ గణపతి, ఆర్ఐలు కే. మహేశ్‌బాబు, సంపత్, మండల సర్వేయర్ నాగండ్ల రాధిక, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రజిత, రత్నాపూర్ జీపీ సంతోష్ రామగిరిఖిల్లా ప్రాంతంలో భూముల సర్వే నిర్వహించారు. బుధవారం నుంచి రెవెన్యూ అధికారులు సర్వే ప్రారంభించి పట్టదారులకు కూడ నోటీసులు జారీ చేయనున్నట్లు సమాచారం. కాగా తమకు ఇప్పటి వరకు తహసీల్దార్ ఎలాంటి సమాచారం ఇవ్వలేదని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్


ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిన అంబులెన్స్

పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్, నవంబర్26: పెద్దపల్లి -కునారం రైల్వే గేటు వద్ద వాహనదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదు. మంగళవారం రైల్వే గేట్ వద్ద భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ఓ అంబులెన్స్ ట్రాఫిక్‌లో చిక్కుకుంది. ఇందులో గర్భిణి ఉన్నది. ఓదెల మండలం భీమారంపల్లి గ్రామానికి చెందిన తూడి జ్యోతి మొదటి కాన్పుకోసం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు 108 అంబులెన్స్‌లో బయలు దేరింది. కూనారం రైల్వేగేట్ వద్ద దాదాపు 40 నిముషాలు పాటు ట్రాఫిక్‌లో అంబులెన్స్ ఇరుక్కున్నట్లు తెలిసింది. 40 నిమిషాల తరువాత గేట్ తీయడంతో దవాఖానలో జ్యోతిని చేర్చినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. అత్యవసర సమయంలో వెళ్తున్న అంబులెన్స్ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ లో ఇరుక్కు పోవడంపై ప్రజలు అందోళన చెందుతున్నారు. అత్యసరమైతే ఇక సంగతులని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గేటు పడితే అరగంట నుంచి గంట దాకా గేటు తీయడం లేదని, ఇరువైపులా కిలో మీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోతున్నాయి. పెద్దపల్లి – కునారం ఆర్వోబీ నిర్మాణ పనులు వేగవంతం చేసి, త్వరగా వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు మహాపాదయాత్ర

ముత్తారం, నవంబర్ 26: తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహాపాదయాత్ర నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు బండారి సుధాకర్, ప్రధాన కార్యదర్శి మల్యాల శంకర్, తీర్థాల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు బర్ల నరేశ్, పెట్టెం రవి, ఇందారపు లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ నుంచి వేములవాడ వరకు ఈ పాదయాత్ర ఉంటుందని పేర్కొన్నారు.

బాలిక నగ్న పూజల కేసులో ఒకరి అరెస్ట్

మంథని, నవంబర్ 26: మంథని బాలికల వసతి గృహంలో నగ్న పూజల పేరుతో బాలికను మోసగించిన హాస్టల్ వంట మనిషితో పాటుగా మంథని పట్టణానికి చెందిన నరేశ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నరేశ్‌ను అరెస్ట్ చేశామని, వంట మనిషి మల్లమ్మ పరారీలో ఉన్నట్లు ఎస్ఐ రమేశ్ తెలిపారు. ఈ కేసు విషయంలో పెద్దపల్లి ఎస్సీ సంక్షేమ అధికారి కే నాగలేశ్వర్ విచారణ చేపట్టారు. హాస్టల్‌లో విద్యార్థినులు, వార్డెన్, ఇతర సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల నాగరాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు స్వప్న, సీఐటీయూ నాయకులు బూడిద గణేశ్ జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని కలిశారు. ఈ ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

మంథని, నవంబర్ 26: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి కరాటే పోటీలకు మంథని జేకేఏ షోటోఖాన్ క్రీడాకారులు ఎంపికైనట్లు ఇన్‌స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు తెలిపారు. ఈ నెల 23 నుంచి 25 వరకు ఎన్టీపీసీ టీవీ గార్డెన్ లో ఎస్‌జీఫ్ జిల్లా సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి 68 వ స్కూల్ గేమ్స్ కరాటే సెలెక్షన్స్ నిర్వహించారు. అండర్ -17 విభాగంలో బేరా ఆదిత్య తేజ, పొట్ల శ్రావణ్ కుమార్, రంగు శ్రీ చరణ్, తోట హాసిని పతకాలు సాధించారు. డిసెంబర్ 9 నుంచి 16 వరకు న్యూ ఢిల్లీ లో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొనున్నారు. విజేతలను ఏసీపీ మడత రమేశ్, జేకేఏ సౌత్ జోన్ ఇన్‌చార్జి రాపోలు సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య అభినందించారు.

కేజీబీవీ సందర్శన

ముత్తారం, నవంబర్ 26: డీఈవో డీ మాధవి మండలంలోని కేజీబీవీని మంగళవారం సందర్శించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల ఆవరణలో డ్రైనేజీ మరమ్మతు పనులను పరిశీలించారు. ఇక్కడ పాఠశాల ఎస్‌వో జీ స్వప్న, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్పులు తీర్చే మార్గం లేదని..

జ్యోతినగర్, నవంబర్ 26: ఎన్టీపీసీలోని కృష్ణనగర్‌కు చెందిన కిరాణ షాపు నిర్వాహకుడు వేముల రాజమౌళి(42) అప్పులు తీర్చే మార్గం లేక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు, ఎన్టీపీసీ ఏఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బిజినెస్‌లో అప్పు చేశాడు. ఆ బాకీని ఎలా తీర్చాలని తీవ్ర ఆవేదనతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు స్థానిక ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. ఇతనికి భార్య సుకన్య, కొడుకులు విహాన్, ఆర్యన్ ఉన్నారు.